కాసానిని గెలిపించి తీరుతాం

బీసీ వ్యతిరేకి కాంగ్రెస్‌కు బుద్ధి చెపుతాం

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని కాంక్షించే బీఆర్ఎస్‌కే మా మద్దతంటున్న బీసీ నేతలు

ఆది నుంచీ కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల వివక్షత చూపుతూ వస్తున్నదని బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అధికారంలో ఉన్నామన్న అహంకారంతో ఇష్టం వచ్చినట్లుగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతుండడం పట్ల బీసీ నేతలు మండిపడుతున్నారు. బీసీలకు న్యాయం చేయకపోగా.. దమ్ముంటే బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని రెచ్చగొట్టేలా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడడం సమంజసం కాదని నేతలు పేర్కొంటున్నారు. ఇకనైనా బీసీలు మేల్కొనాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా పలువురు నేతలు గుర్తు చేస్తున్నారు. ఈసారి గెలిపించుకోకుంటే.. రానున్న రోజుల్లో ఏ ఎన్నికల్లోనూ బీసీలకు టికెట్ ఇచ్చేందుకు ఏ రాజకీయ పార్టీ ముందుకు రాదని హెచ్చరిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని కాంక్షించి బీసీ అభ్యర్థికి టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్‌కు తమ మద్దతు అని పలువురు నేతలు ఘంటాపథంగా చెబుతున్నారు. ఇదే స్ఫూర్తితో పార్టీలకతీతంగా అన్ని కుల సంఘాలు ఏకతాటిపైకి వచ్చి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిస్తున్నారు. బీసీలు తల్చుకుంటే ఏదైనా సాధిస్తారని ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా నిరూపించాలన్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ)

బీసీల దమ్మేంటో చూపిస్తాం

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. బడుగులను చులకనగా చూస్తున్న పార్టీ కాంగ్రెస్. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీల ఐక్యతను చాటుతాం. జనాభాలో మెజార్టీగా ఉన్న బీసీల సత్తా చూపెడతాం.

– నర్సింహులు, పర్వతాపూర్, తాండూరు

బీసీ కులాల ఐక్యత చాటుతాం

ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపునకు కృషిచేస్తాం. ఉమ్మడి రాష్ట్రంలోనే జ్ఞానేశ్వర్ బీసీ కులాలను ఏకం చేసి రాజకీయ చైతన్యం కల్పించారు. బీఆర్ఎస్ అగ్ర కులాల నాయకులకు టికెట్ ఇవ్వకుండా ఓ బీసీ నాయకుడికి టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉన్నది. కాసానిని అధిక మెజార్టీతో గెలిపించి బీసీ కులాల ఐక్యత చాటుతాం.

– ఎం.రాములు, పూడూరు మండలం

కాసాని గెలుపే ధ్యేయం

చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజ్ బిడ్డ కాసానికి కేటాయించడం హర్షణీయం. గతంలో ఎంపీగా గెలిచిన వ్యక్తి ఆస్తులను కాపాడుకునేందుకు కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యాడు. కానీ కాసాని కేవలం బీసీల ఐక్యత కోసం తన జీవితాంతం పోరాటం చేస్తూనే ఉన్నారు. బీసీ బిడ్డ కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం.

– శివరామ్, జినుగుర్తి, తాండూరు

కాసానికి టికెట్ ఇవ్వడం అభినందనీయం

కాసాని గతంలో ఉమ్మడి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. అలాంటివారు పార్లమెంట్‌లోకి వెళ్తే నిరుపేదల సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. బీసీ నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. అధికారం కోసం పార్టీలు మారినవారికి సరైన బుద్ధి చెప్పాలి.

– హన్మంత్, కడ్మూర్, పూడూరు మండలం

బీసీలంతా ఒక్కటవుతారు

బీసీలంగా ఏకతాటి పైకి వచ్చి కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం. కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొన్ని రోజులకే ఆ పార్టీ నేతలు అహంకార ధోరణితో విర్రవీగుతున్నారు. బీసీలకు బీఆర్ఎస్ అధినేత పెద్దపీట వేశారు. జనాభా లెక్కన చూసిన కూడా బీసీలమే అధిక శాతం ఉన్నాం. తప్పకుండా జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటాం.

– బీర్బల్, మైతాబ్‌ఖాన్‌గూడ, నవాబుపేట మండలం

మన ఓట్లు మన నాయకుడికే వేసుకుందాం

ఎన్నికల్లో కాసాని గెలుపొందడం ఖాయం. గతంలో చేవెళ్ల నుంచి ఇద్దరు నాయకులు ఎంపీగా గెలుపొంది తమ సొంత ప్రయోజనాల కోసం ఇతర పార్టీలోకి వెళ్లారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి మన ఓట్లు మన నాయకుడికే వేసుకుందాం. ఎంపీగా జ్ఞానేశ్వర్ గెలుపొందితేనే పార్లమెంట్‌లో బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు.

– కుమ్మరి దర్శన్, బీసీ సెల్ నాయకుడు, షాబాద్ మండలం

బీసీల గళం వినిపించాలి

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతోకాలంగా కృషిచేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు. బీసీల గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. కాంగ్రెస్ నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుస్తారే తప్ప న్యాయం చేయరు. బీసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసి సరైన న్యాయం చేసింది. కాసానిని గెలిపించుకుందాం.

– రాఘవేందర్ ముదిరాజ్, పులుమామిడి, నవాబుపేట మండలం

బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. మన సత్తా చాటాల్సిందే.

– కారు చెన్నయ్య, బోడంపహాడ్, షాబాద్ మండలం

మా విలువ తెలిసేలా చేస్తాం

కాంగ్రెస్ పార్టీకి బీసీల బలమెంటో తెలిసేలా చేస్తాం. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించడం మంచి విషయం. ఐకమత్యంతో జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకుంటాం. కాంగ్రెస్‌వాళ్లు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు. కాంగ్రెస్ పార్టీ పతనం చూడటమే మా లక్ష్యం.

– కృష్ణయాదవ్, కృష్ణా కాలనీ అధ్యక్షుడు, మాదాపూర్

బీసీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తాం

కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదు. మా బలమేంటో అర్థమయ్యేలా చేసి చూపిస్తాం. బీసీ హక్కుల కోసం పాటుపడే నాయకుడు బీసి అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం. బడుగు బలహీన వర్గాలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను అడ్డుకుంటాం.

– రాంచందర్, ఇజ్జత్‌నగర్ వార్డు సభ్యులు, మాదాపూర్

జ్ఞానేశ్వర్ విజయానికి కృషి చేస్తాం

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నాయకుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయానికి కృషి చేస్తాం. బీసీలకు దమ్ము, ధైర్యం ఉంటే కాసానిని గెలిపించుకోండి చూస్తాం అంటూ ఓ నాయకుడు సోషల్ మీడియాలో సవాల్ చేశాడు. ఈ విషయాన్ని బీసీలందరూ గమనించి బీసీ నేత కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని మన సత్తా చాటుదాం.

– ఎడ్ల ఉదయ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు, కందుకూరు

బీసీల గళం వినిపిద్దాం

బీసీల గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. ఐక్యగా ఉండి ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది. కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ వక్రబుద్ధికి సమయం చెప్పాల్సిన అవసరం ఉన్నది.

– జయమ్మ రాజు, శాలివాహన సంఘం రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు

ఎన్నికల విధులపై అధికారులకు అవగాహన

సెక్టోరియల్ అధికారులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, ఏప్రిల్ 16: ఎన్నికల విధులపై సెక్టోరియల్ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అవగాహన కల్పించారు. మంగళారం తహసీల్దార్ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ ప్రక్రియలో సెక్టోరియల్ అధికారులు విధులు, తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రాణదాతలుగా..రక్తదాతలు

రక్తదానం చేసిన పరిగి ఎస్ఐ సంతోష్‌కు పండ్లు అందజేస్తున్న డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 16: రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పరిగిలోని ఏబీఎస్ ప్లాజాలో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు సరైన సమయాల్లో రక్తం ఎక్కించడం ద్వారా వారి ప్రాణాలు కాపాడవచ్చని చెప్పారు. రక్తదానం చేసిన వారందరూ ఇతరులకు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా యువత రక్తదానం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా 233 యూనిట్ల రక్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి, కొడంగల్ సీఐలు ఎన్.శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, పరిగి ఎస్ఐ సంతోష్, వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజమల్లయ్య

మర్పల్లి, ఏప్రిల్ 16 : మండలంలోని కొత్లాపూర్, మర్పల్లి గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రాజమల్లయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. వృద్ధులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎండలు తగ్గిన తరువాత పనికి రావాలని తెలిపారు. కొలతల ప్రకారం పనులు చేయించి రోజుకు రూ. 300లు వచ్చే విధంగా చూడాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏపీవో అంజిరెడ్డి టీఏలు, ఎఫ్ఏలు కూలీలు పాల్గొన్నారు..

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

సమావేశంలో మాట్లాడుతున్న మండల నూతన విద్యుత్ ఏఈ వి.రఘువీర్

పెద్దేముల్, ఏప్రిల్ 16 : విద్యుత్ లైన్ బ్రేక్ డౌన్‌లు వచ్చినపుడు సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని మండల నూతన విద్యుత్ ఏఈ వి.రఘువీర్ అన్నారు. మంగళవారం ఏఈగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మండలంలో ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు,జేఎల్ఎంలు, ఆర్టీజన్లు ఉన్నారు.

గ్యాస్‌లీక్‌పై అవగాహన

కొడంగల్, ఏప్రిల్ 16: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో వంట గ్యాస్ లీక్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్యాస్ లీకైనప్పుడు ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలను చూపించారు. వంట చేసేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో వివరించారు. ఫైర్‌స్టేషన్ సిబ్బంది మతిన్, ఆనంద్, భీమ్‌రెడ్డి,మోతీలాల్, భాను ప్రసాద్, వెంకటప్ప పాల్గొన్నారు.

కళాకారులకు ఆర్థిక సాయం

కళాకారులకు ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ నాగిరెడ్డి

దోమ, ఏప్రిల్ 16: మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో కళాకారులు సోమవారం రాత్రి మహా రామాయణం వీధి నాటకాన్ని ప్రదర్శించారు. జడ్పీటీసీ నాగిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై కళాకారులకు పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల వైస్ ఎంపీపీ మల్లేశం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, స్థానిక సర్పంచ్ మామిళ్ల నర్సింహులు, నాయకులు శ్రీకాంత్, మచ్చెందర్‌రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి,ఎల్లయ్య,హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

కులకచర్ల, ఏప్రిల్ 16 : కులకచర్ల మండలంలో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి వీరస్వామి తెలిపారు. కులకచర్ల మండలంలో ఇప్పాయిపల్లి, బండవెల్కిచర్ల గ్రామాల్లో డీసీఎంఎస్, కులకచర్ల, సాల్వీడ్, ముజాహిద్‌పూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కులకచర్ల ఏఎంసీ, కుస్మసముద్రం ఎఫ్ పీవో, మల్కాపూర్, కన్మన్‌కల్వ, అనంతసాగర్, చాకల్‌పల్లి, ముజాహిద్‌పూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని వసతులు కల్పించి నట్లు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర ను కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

నిందితులు రిమాండ్‌కు తరలింపు

యాలాల, ఏప్రిల్16: వివాహిత ఆత్మహత్యకు ప్రేరేపించిన నిందితులు కటకటాల పాలయ్యారు. యాలాల మండలం కమాల్‌పూర్ గ్రామంలో నివాసముంటున్న గుమ్మడి రవిశంకర్ భార్య గుమ్మడి ప్రియాంక (28) అత్తింటివారి వేధింపులు తాళలేక 20 రోజుల క్రితం విషం తాగింది. ప్రియాంకను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృత్యువుతో పోరాడి చివరకు తనువు చాలించింది. ప్రియాంక మెజిస్ట్రేట్ ముందు డిక్లరేషన్ ఇస్తూ తన ఆత్మహత్యకు భర్త గుమ్మడి రవిశంకర్, అత్త గుమ్మ డి వెంకటమ్మ, సవతి గుమ్మడి అంజమ్మ కారణంగా వెల్లడించారు. నిత్యం మానసికంగా, శారీరకంగా వేధించడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేయడంతో వారి వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలపడంతో నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తాండూరు రూరల్ సీఐ అశోక్ గౌడ్, ఎస్ఐ శంకర్‌లు ఉన్నారు.

పోక్సో కేసు నమోదు.. నిందితుడు రిమాండ్

యాలాల, ఏప్రిల్16: నిత్యం బాలికను వేధిస్తున్న ఓ వ్యక్తిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని రాజీ వ్ కాలనీకి చెందిన ఇంతియాజ్(45) వెకిలి చేష్టలతో బాలికను కొంత కాలంగా వేధిస్తున్నాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఇంతియాజ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా యొక్క క్లైంట్ అయిన గంగిశెట్టి శ్రీశైలం మరియు అతని తమ్ముడు గంగిశెట్టి శ్రీను ఇద్దరి తండ్రి జి.శంకరయ్య గార్లు షాద్‌నగర్ కోర్టులో O.S.No.86/2021 ద్వారా సర్వే నెంబర్లు 631, 629 పైన దావా వేసినారు. అట్టి కేసు షాద్‌నగర్ జూనియర్ కోర్టులో పెండింగ్ ఉన్నది. కావున ఇట్టి భూమిని ఎవరైన కొనుగోలు చేసినచో దానికి వారే పూర్తి బాధ్యత వహించవలసి వచ్చును. కావున సమస్త ప్రజలను ఈ ప్రకటన ద్వారా హెచ్చరించడము జరిగింది.

వి. రవీంద్రకుమార్ అడ్వకేట్
షాద్‌నగర్. సెల్ నెం. 9440645566

కొనసాగుతున్న తనిఖీలు

రూ. 13.75 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గ్రేటర్ వ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 14.3 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.కోటి 95 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, 20,198 లీటర్ల అక్రమ మద్యాన్ని కూడా పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 177 కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. నగదు, ఇతర వస్తువులపై 364 ఫిర్యాదులు రాగా, వాటిని పరిశీలించి పరిష్కరించామన్నారు. 237 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని, 2787 లైసెన్స్ ఉన్న ఆయుధాలను కూడా డిపాజిట్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ 28 లక్షల నగదు, రూ.2.37లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఆగివున్న టిప్పర్‌ను ఢీకొట్టి వ్యక్తి మృతి

కొండాపూర్, ఏప్రిల్ 16 : బైక్‌పై వెళ్తూ.. ఆగివున్న టిప్పర్‌ను ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరోవ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదం గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వట్టినాగులపల్లి నివాసి పత్లావత్ హమ్యా (31), తన బావమరిది విస్తావత్ మోతీలాల్‌తో కలిసి సోమవారం అర్ధరాత్రి బైక్‌పై గోపన్‌పల్లిలోని జర్నలిస్ట్ కాలనీకి వెళ్తున్నాడు. మార్గమధ్యలో ఉన్న శ్రీదేవి ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీ సమీపంలో కంకర లోడ్‌తో ఆగివున్న టిప్పర్‌ను ఢీ కొట్టాడు. బైక్ డ్రైవింగ్ చేస్తున్న హమ్యా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మోతీలాల్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి.

వేధిస్తే..షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయండి

వాట్సాప్ నంబర్ 8712662111

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): బాలికలు, మహిళలను వేధించే పోకిరీలపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి వాళ్లను వదిలే ప్రసక్తి లేదని మహిళలు నిర్భయంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 15 రోజుల్లో 122 మంది ఆకతాయిలను షీ టీమ్స్ పట్టుకున్నాయన్నారు. అందులో 79 మంది మేజర్స్, 43 మంది మైనర్స్ ఉన్నారని, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. 14 ఫోన్ ద్వారా, సోషల్‌మీడియా యాప్స్‌తో 36, నేరుగా 98 ఫిర్యాదులు వచ్చాయని అందులో 14 క్రిమినల్ కేసులు నమోదవ్వగా, 70 పెట్టీ కేసులు, 43 మందికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు రాచకొండ మహిళా సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్ వివరించారు. మహిళలు వేధింపులకు గురైతే రాచకొండ షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 8712662111కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

PUBLIC NOTICE

The Notice is hereby given to General Public that our client is intending to purchase All all that Piece and parcel of Agricultural land in Survey No. 636/A admeasuring Ac 1.2000 gts situated in Nandigama (V) Nandigama (M), Ranga Reddy District under registration with the Tehsildar and Joint Sub-Registration, Nandigama - the State of Telangana. bounded by: North: Others Mekaguda to Nandigama Road, South: Others Land of Chennaiah, East: Others Land of Sayanna, West: Survey No. Land of Sy No. 625. Any person having or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lispendens, lien, charge, maintenance, easement or under any Agreement or Power of Attorney whatsoever or otherwise howsoever, is hereby required to notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below, within Seven (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right or interests whatsoever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purposes and sale shall be completed.

Sd/- PRAVEEN KUMAR JAIN, B.A, LL.M
Advocate
H. No: 14-1-18, Near Police Station
Mangalhat, Hyderabad-500006.
Cell: 9851609064